పీసీసీ అధ్యక్షుని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ మహమ్మదాబాద్

పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఈ పవన్ కుమార్ గురువారం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసం దగ్గర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి గండీడ్ మండల రాజకీయ పరిణామాల గురించి రేవంత్ రెడ్డితో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కార్యకర్తలంతా ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్ 1

శుక్రవారం 8 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

విద్యుత్‌ఘాతంలో ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ- మహమ్మదాబాద్

విద్యుత్‌ఘాతంతో ఎద్దు మృత్యువాత పడిన ఘటన మండలంలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన బోడ భీమయ్య అనే రైతు తెలిపిన వివరాల ప్రకారం ఎద్దులను మేపుతుండగా గడ్డిమేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లిన ఎద్దుకు కరెంట్ షాక్ తగిలి మృతి చెందిందని రైతు తెలిపారు.దీంతో ఎద్దు విలువ 70 వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిలిందని రైతు ఆవేదన వ్యక్తం చెందారు.రైతు జీవన ఉపాధి కోల్పోయిందని విద్యుత్ శాఖ,ప్రభుత్వం సంయుక్తంగా ఆదుకోవాలని రైతు,గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అందరూ చూపు.. జడ్చర్ల వైపు

- ముచ్చటగా ముగ్గురు పోటీ ఉన్నట్టు సమాచారం.
- టీఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ
- కాంగ్రెస్ పార్టీ నుంచి నువ్వా నేనా..





వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గానికి మూడు పార్టీల నుండి పోటీ జరగనున్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ పార్టీ తరపునుండి ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి టికెట్ పూర్తిగా డిక్లేర్ అయ్యింది. అయితే త్వరలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకలు ఖారారు కాలేదు. త్వరలో చేస్తారని సమాచారం . కాంగ్రెస్ పార్టీ నుంచి నువ్వా నేనా.. అన్నట్టు ఉంది.

నవతెలంగాణ - బాలానగర్.

కాంగ్రెస్ పార్టీ నుండి నువ్వా నేనా అన్నట్లు ఇరువురి మధ్య పోటీ సర్దుమరిగినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి టీపీసీసిఉపాధ్యక్షులు నియోజకవర్గం రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిసింది. గతంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నారాయణపేటకు వెళ్తున్నట్లు తెలిసింది. బీజేపీ పార్టీ నుండి ఒక మహిళ ఒక పురుషుడు పోటీ పడుతున్నట్లు సమాచారం. బీసీ వర్గం నుంచి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ పోటీపడే అవకాశముంది. ఎవరికి వారే యమునా తీరే అంటూ ప్రచారాలకు సిద్ధమవుతున్నారు. యువకులను పార్టీలో చేర్పించుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్నాయి దీంతో ఈసారి జడ్చర్ల నియోజకవర్గం పైన అందరూ చూపు ఉండటంతో రసవత్తంగా ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మహిళా సంఘాలను యువకులను లారీ డ్రైవర్ అసోసియేషన కుల సంఘాలను అనే మమేకంగా ఉన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గెలవాలనిలక్ష్మారెడ్డి నియోజక వర్గంలోని బాలానగర్. రాజాపూర్. నవ పేట .జడ్చర్ల .మిడ్జిల్ మండలాలలో అన్ని గ్రామాలలో యువతను పార్టీలో చేర్పించుకుంటున్నారు తమకు సాటి ఎవరూ లేరని ధీమాతో ఉన్నట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జనంపల్లి అనిరుద్ రెడ్డి పార్టీని వీడకుండా రాహుల్ గాంధీ పాదయాత్రలో చురుకుగా పాల్గొని పలు మన్ననలు పొందినారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి పాదయాత్ర కూడా నిర్వహించారు .దీంతో ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నట్లు ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ పార్టీ నుండి ఇంకా ఎవరు నియమితులు కానట్లు తెలుస్తుంది.

తండాలకు బీటీ రోడ్డు మంజూరు



నవతెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచనతో రాష్ట్ర గిరిజన మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మెన్ వాల్య నాయక్ సహకారంతో మండలంలోని గిరిజన ప్రాంతాల్లో బీటీ రోడ్డు నిర్మాణం కోసం రాయినోని కుంట తండా నుంచి చౌటకుంటా తాండా, తుల్జా నాయక్ తాండా వరకు 2.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం 2 కొట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్టు సర్పంచ్ భాస్కర్ నాయక్ ,బీఆర్ఎస్‌టి సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి తండాలకు బీటీ రోడ్డు లేక గిరిజనులు ఎంతో ఇబ్బందుల గురయ్యారని తెలిపారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గిరిజన తండాలకు వీటి రోడ్డు మంజూరు చేయడంపై గిరిజనులు హర్ష వ్యక్తం చేశారు. అనంతరం గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో గిరిజన నాయకులతో కలిసి శాలువా పూలమాలతో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జెవిందర్ నాయక్ , రమేష్ నాయక్ , మంగళగడ్డ తండా మత్రు నాయక్ , ఈదులబై తండా సర్పంచ్ భాస్కర్ చౌహాన్, బీఆర్ఎస్ మండల నాయకులు గోపాల్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడి టీచర్లు సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మూర్తి తెలిపారు. గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సరోజా అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగాసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ ఈనెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల నిరవధిక సమ్మె జరగబోతుందని అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతన 26,000 అమలుపరచాలని, పెన్షన్, ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత, సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడి ఉద్యోగులకు వ్యాధిదు చెల్లించాలన్నారు. రిటైర్డ్ రిటైర్మెంట్ బెనిఫిట్, టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ గా నిర్ణయించాలని, 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడి ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు.ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని, 2018 లో కేంద్ర ప్రభుత్వం పెంచిన అంగన్వాడి టీచర్ల వేతనం 1500 ఎల్పర్లకు 750 రూపాయలు మినీ వర్కర్లకు 1250 రూపాయలు తక్షణ ఏరియాతో సహా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పుష్పలత మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ సిబ్బంది మొత్తం 11 వ తారీకు నుంచి మండల కేంద్రాల్లో టెంట్లు వేసుకొని ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు టెండర్లలో కూర్చోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు సరోజ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు మొక్కవోని ధైర్యంతో సమ్మెలో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ గత 48 ఏళ్లుగా అంగన్వాడీలు గ్రామ పట్టణ ప్రాంతాల్లో అనేక రకాల సేవలు అందిస్తున్నారని వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను నిర్వీర్యపరచడము బడ్జెట్ తగ్గించడము స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం మానుకోవాలని రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణము దిగివచ్చి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు బేగం కవిత, కమల, సుజాత లీలావతి, గంగాబాయి, పద్మ సుగుణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

రాజీ మార్గమే రాజ మార్గం : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజల మధ్య ఉన్న తగాదాలు రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం పత్రికలతో మాట్లాడుతూ ఈనెల 9వ వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని వారు సూచించారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజ మార్గమని ఆయన పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని వారు సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు కోరారు.

వినియోగదారులకు అవగాహన

నవతెలంగాణ-బాలానగర్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బాలానగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం మోదంపల్లిలో ఆర్థిక అక్షరాస్యత ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కర్నూల్ కళాజాత బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై క్రాస్ లోన్ పొదుపు మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. పొదుపులోను వాహనలో ఎడ్యుకేషన్ లోన్ ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు, డిజిటల్ లావాదేవీలపై సైబర్ మోసాలపై మాటల ద్వారా పాటల ద్వారా మేజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమైనటువంటి రూపకంగా తెలిపారు. ఈ కార్యక్రమంకు బ్యాంకు మేనేజర్ స్వాతి బ్యాంక్ స్టాఫ్ సిబ్బంది దీపక, శ్రీకాంత్, గ్రామ సర్పంచి పొదుపు మహిళలు రైతులు కళాజాత బృందం సభ్యులు విజయ్, మెజీషియన్ ,రాఘవేంద్ర ,సింగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యాదవులకు 18యూనిట్ల గొర్రెల పంపిణి

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం రెండు గ్రామాల యాదవులకు18 యూనిట్ల రెండో విడత గొర్రెల పంపిణి చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కుల వృత్తులకు చేయూతనిస్తూ అండగా ఉంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు.అనంతరం మండలంలోని యాదవులు ఎమ్మెల్యే ఆలకు సంప్రదాయకంగా గొంగడిని కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు కరుణాకర్ యాదవ్, ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మండల అధ్యక్షులు బిట్ట యాదగిరి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, యాదవులు పాల్గొన్నారు.

10న జడ్చర్లలో యూత్ వింగ్ మహాసభ

బాలానగర్ : జడ్చర్ల నియోజవర్గంలో ఈ నెల 10వ తేదీన ఎమ్మెల్యే చర్లకోలా లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అలాగే నియోజకవర్గ.మండల నాయకుల ఆదేశానుసారంతో జరగబోయే జడ్చర్ల నియోజకవర్గ యూత్ వింగ్ సభ ఉంటుందని రాజాపూర్ మండల యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్ గ్రామ సర్పంచ్ గోరి రవి నాయక్, మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు మహేందర్ , గిరిజనసెల్ అధ్యక్షుడు పాండు నాయక్, రచమళ్ల యాదగిరి ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ , ఏఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య ,రాజపూర్ ఉప సర్పంచ్ అల్లే శ్రీను,నజీమ్, రాజు నాయక్ తెలిపారు. నాన్ చెరువు తండా గ్రామ పంచాయతీ నుంచి టీఆర్ఎస్ పార్టీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య ,రాజపూర్ ఉప సర్పంచ్ అల్లే శ్రీను,నజీమ్, రాజు నాయక్,రొడ్డరమేష్, శంకర్,శ్రీను, దివ్య,బసు,శంకర్, సేవ్యరఘు,బిచ్యవెంకట్ యూత్ వింగ్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జోడు పాదయాత్ర ..

నవతెలంగాణ - బాలానగర్

రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి కాశీ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర జరిగింది.బాలానగర్ మండల కాంగ్రెస్ నాయకులు పెద్దాయపల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్ దానికి పూలమాలలు వేసి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మామిడి గుట్ట శంకరును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గత మూడు రోజుల కింద నియమించడంతో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వరకు వెళ్లినట్టు తెలిపారు. .అనంతరం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ నేటి నుండి గ్రామ గ్రామాలలో గ్రామ కమిటీలు అధ్యక్షులను నియమించనున్నట్లు తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలు 16 గిరిజన తండాలలో గిరిజనులను బలోపేతం చేయడానికి గిరిజన నాయకునికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పచెప్పినందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.



ఉచిత విద్యుత్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

- పరమహంస స్వామీజీ ని తక్షణమే అరెస్ట్ చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నిరుపేద దళితులకు గృహ అవసరాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలుకోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమమం చేపడుతున్నట్లు దళితులు రాజకీయాలకతీతంగా భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు అధ్యక్షతన కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 342 జీవో ప్రకారంగా 101 యూనిట్ల విద్యుత్తు ఇవ్వాల్సి ఉండగా దానిని 300యూనిట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జీవో కూడా అమలు కావడం లేదన్నారు అర్హత ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు కొరకై సెప్టెంబర్ నెల మొత్తం దశలవారి ఉద్యమాలు చేపడుతామన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యుత్ అధికారులు దళితులను మోసగిస్తున్నారని విమర్శించారు ఎస్సి సబ్ ప్లాన్ నిధులు ట్రాన్స్ కో డిపార్మెంట్ కు అందుతున్నాయని ప్రభుత్వం ఆ మేరకు ఉచిత కరెంటు ఇవ్వకుండా దళితులు నుండి మీటర్ల ద్వారా బిల్లులు వసూలు చేస్తుందన్నారు భూస్వాములకు పెట్టుబడిదారులకు కార్పోరేట్ సంస్థలు భూములు ఉన్న వారికి ఉచితంగా విద్యుత్తు మోటార్లకు కరెంటు ఇస్తున్నప్పుడు దళితుల గృహాలకు సెంటు భూమిలేని పేదలకు ఉచితంగా కరెంటు ఇస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరారు. దళితులు రాజకీయాలకతీతంగా ఉచిత కరెంటు ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.తమిళనాడు మంత్రి తల నరికితే 10 కోట్లు ఇస్తామని ప్రకటించిన పరమహంస స్వామీజీని తక్షణమే హత్యా నేరం కింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక భావం వ్యక్తపరిస్తే దానికి ప్రతిభావం వ్యక్తం చేయాలి కానీ తలం నరకడానికి 10 కోట్ల సుపారి ప్రకటించడం అంటే నేరంలో భాగస్వాములు అవుతాడని చెప్పారు ఎన్నికల ఏడాది కావడం వల్ల విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం పబ్బం గడుపుకోవడానికి మనువాద శక్తులు పథకం ప్రకారం చేస్తున్న కుట్రలేనని విమర్శించారు. మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగింపు చేస్తే నోరు మెదపని మోడీ అమిత్ షాలు తమిళనాడు మంత్రి చేసిన వ్యాఖ్యలపై స్పందించటం సిగ్గుచేటు అన్నారు విద్వేషాలు రెచ్చగొట్టకుండా రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఏ సత్యం వెంకట్రాములు, బాలరాజు టంకరి రాములు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రకాల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆరోపించారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శనగా తెలంగాణ చౌరస్తాకు వెళ్లి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీజేపీ అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలు నియంత్రిస్తామని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రజలకు అందుబాటులో నిత్యవసర సరుకులు ధరలు ఉంచుతామని ప్రగల్భాలు పలికిన పలికిన ప్రభుత్వం ఎందుకు మరిచిపోయిందని వారు ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న 100శాతం నుంచి 400 శాతానికి నిత్యవసర వస్తువులు, పెట్రోలు డీజిల్ గ్యాస్ తదితర ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని వారు అన్నారు. ధరలపై ప్రజలు పోరాడకుండా ప్రజల మనోభావాలను మతోన్మాదం వైపు సెంటిమెంటు రాజకీయాల వైపు మరలుస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఒకవైపు మణిపూర్లో మంటలు రగిలించి ఇంకో వైపున జెమిలి ఎలక్షన్ల పేరుతో ప్రజలను డైవర్ట్ చేస్తూ విశ్వ గురువుగా విస్తృతమైన అబద్దాల ప్రచారం మోడీ ప్రభుత్వం చేస్తుందని దేశంలో నిరుద్యోగము, జీడీపీ, అభివృద్ధి అధోపాతాళంలోకి వెళ్లిందన్నారు. వాట్సప్ ప్రచారము అబద్దాలకు నిలయంగా మారిందన్నారు.అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, జి20 దేశాల సమావేశాల పేరుతో ఢిల్లీ ప్రధానమైన నగరాల్లో పేదల ఇళ్లను కూల్చివేసి పేదలను బజారులో పడవేస్తుందన్నారు. బిజెపి అభివృద్ధి అంటే దిగజారుడు తప్ప మరోటి కాదని, ఆకలిలో భారతదేశం 110 స్థానంలో, అభివృద్ధిలో 140 స్థానంలో నిలబెట్టిన ఘనత మోడీదేనని, బిజెపి ప్రభుత్వం పై ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, చంద్రకాంత్ , కడియాల మోహన్, జగన్, రాజ్‌కుమార్, ప్రశాంత్, నర్సింలు, లక్ష్మయ్య,రాజు, భరత్, జహంగీర్, కేశవులు, సాయి లీల, గౌసియా భాను ప్రసాద్, మనికంట రాము వరదగాలన్న మాణిక్యం రాజు, రాములు ,పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి కోరారు. గురువారం భూత్పూర్ మండల కేంద్రంలో అధిక ధరలు నిర్వహిస్తూ ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నిత్యావసర సరుకుల పెరుగుతున్నాయన్నారు. పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు పెరగడమే గాని తగ్గడం లేదన్నారు. 2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50 శాతం నుంచి 200 శాతం వరకు బియ్యము పప్పు నూనె ధరలు పెరగడం జరిగింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2021 22 లో 98 వేల కోట్లు 2022 23లో 89 వేల కోట్లు 2023 24 లో 60 వేల కోట్లు తగ్గించడం వలన గ్రామీణ కూలీలు ఉపాధి లేక వలస బాట పట్టారన్నారు. ముందుగా మునెప్ప దేవాలయం నుంచి భూత్పూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి దాకా నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైబు, జి నారాయణ, ఎం వెంకటేశం, రమేష్, రాఘవేందర్ ,మైసమ్మ ,కృష్ణయ్య ,బండి చంద్రమ్మ ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ కే ఓటెందుకేయాలి...

నవతెలంగాణ -మదనాపురం

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికే ఓటు ఎందుకు వేయాలి అనే వివరాలపై మదనాపురం మండలం అజ్జకొలు గ్రామానికి చెందిన డైరెక్టర్ కుర్వ నరసింహులు తమ కుటుంబానికి తొమ్మిది సంవత్సరాలుగా పథకాలు అమలు అయిన తీరుపై మండల కేంద్రంలో బ్యానర్ రూపంలో ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. కళ్యాణ లక్ష్మి ఆరోగ్య శ్రీ,రైతు బంధు,రుణమాఫీ ,వృద్ధాప్య పింఛన్,గొర్రెల లబ్ధి మొదలగు అంశాలను వివరించి 20 లక్షల 29 వేల866 రూపాయలు కుటుంబానికి అందినట్లు సూచించారు. గురువారం మదనా పురంకి వచ్చిన దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డికి బ్యానర్ పై ఉన్న వివరాలను చూపిస్తూ తమ అభిమానాన్ని వెల్లడించినట్లు డైరెక్టర్ నరసింహులు తెలిపారు.

‘ప్రాజెక్టులు పూర్తిగా కాకుండానే ప్రారంభోత్సవాలు...!’



మహబూబ్ నగర్ : ఈనెల 16న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని అసలు 60 శాతం కూడా పూర్తికాని ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఎలా ప్రారంభిస్తారో ముందుగా పాలమూరు ప్రజలకు చెప్పిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంబి.ంచాలని టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2017 జూన్ 11న శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటివరకు 55 శాతం పూర్తయ్యాయని తెలిపారు.ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినవి కావని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులే పత్రికలకు మీడియాకు వెల్లబుచ్చి నటువంటి వివరాలని అన్నారు. 55శాతం పూర్తయిన ప్రాజెక్టును 16న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు.సీఎం కేసీఆర్ 16న ప్రారంభి ంచడమే కాకుండా 17న ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాలలో కృష్ణా జలాలతో ఆయా దేవాలయాల దేవుళ్ళ పాదాలకు జలాభిషేకం చేయాలనీ ఆదేశించడం ఎంతవరకు కరెక్ట్ అని విమర్శించారు. 16 న నార్లాపూర్ లో సీఎం కేసీఆర్ ప్రారంబి .ంచనున్న ప్రాజెక్టు దగ్గర 9 మోటర్లు ఉండాలి కానీ ఒక్క మోటార్ మాత్రమే బిగించారని పేర్కొన్నారు. 9 మోటార్లకు సంబంధించి ఒక్కొక్క మోటార్ కెపాసిటీ 145 మెగావాట్ల విద్యుత్ కెపాసిటీ అని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేస్తూ ఓట్ల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అసలు ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభోత్సవానికి పూనుకున్నారని విమర్శించారు. నార్లపూర్ రిజర్వాయర్ కు దాదాపు రెండు కిలోమీటర్లు కాల్వ ద్వారా వచ్చి మీరు నిండుతుందని అలాంటి నార్లాపూర్ రిజర్వాయర్ ఇంకా 35 శాతం పనులు పూర్తికాలేదని వివరించారు. ఇంకా 40 శాతం పనులు పెండింగ్లో ఉన్నాయని స్వయంగా నీటిపారుదల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజత్ కుమార్ డ్రైవ్ రన్ చేయడానికి వచ్చి స్వయంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిఎంఆర్ ప్రచార కార్యదర్శి బెనాహర్ నాయకులు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వనపర్తి పట్టణంలో నందగోపాల యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా శుభోదయమే పాతకోటలోని శ్రీకృష్ణ దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం భవనంలో శ్రీకృష్ణునికి, ఉట్లకు పూజలు చేసి భక్తులందరికీ భోజన సౌకర్యం కల్పించి ఘనంగా వేడుకలను చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి శోభాయాత్ర ప్రారంభించారు. గోపికల వేషధారణలో చిన్నారులు, యువతుల కోలాటాలు, మహిళల నృత్యాలతో, పెద్దల డిల్లంపల్లెం మరియు యువకులను డీజేలతో వనపర్తి పట్టణంలోని వీధులలో సందడి చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, మాజీ కౌన్సిలర్, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్, ఆవుల శీను, కౌన్సిలర్స్ పాకనాటి కృష్ణయ్య, ఏర్పుల రవి, ఎల్ఐసి కృష్ణ, పాతకోట శేఖర్, నక్క రాముడు, నాయకులు పెండెం మన్యం, రఘు, ఏరువ హరి, మెడికల్ రాజు, నక్క మహేష్, గాడిదల బాలస్వామి, బీరయ్య, జింగిడి రాజు, శంకర్, ఉపాధ్యాయులు రవీందర్ యాదవ్, గురురాజు, గోపాలకృష్ణ, రాములు, శ్రీనివాసులు, సత్యనారాయణమూర్తి, పెద్ద ఎత్తున మహిళలు యాదవ సోదరులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు యాదవులు తమ పిల్లలను రాధాకృష్ణ గోపికల వేషాలు వేసి తమ దైవమైన శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉ ట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు అంతక ముందు గ్రామంలో ట్రాక్టర్ మీద శ్రీకృష్ణుని చిత్రపటాన్ని చిన్నారుల వేషధారాలతో గ్రామంలో ఊరేగింపు చేశారు, కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల గ్రామ సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు శేఖర్ బుచ్చన్న లక్ష్మయ్య నాయకులు కర్ణాకర్ రామకృష్ణ శ్రీనివాసులు వెంకటేష్ వెంకటయ్య రాముడు తదితరులు పాల్గొన్నారు

మదనాపురం: మదనాపురం మండలంలోని దుప్పల్లి,దంతనూర్, శంకరమ్మ పేట,తదితర గ్రామాల్లో గురువారం నాడు శ్రీకృష్ణాష్టమి వేడుకలను గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు యాదవులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్వరి టౌన్ చర్చిలో గృహప్రవేశం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో గల కల్వరి టౌన్ చర్చ్ కు అనుకొని ఉన్న వేరే వ్యక్తుల యొక్క గృహాన్ని ఆ చర్చి కొరకు తీసుకున్నారు గురువారం నాడు ఆ గృహాన్ని గృహప్రవేశం కల్వరి టౌన్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆ ఇంటిని ప్రస్తుతం ఆ చర్చిలో సేవ చేస్తున్నటువంటి పాస్టర్ స్టీవెన్ ప్రకాష్ కుటుంబం ఉంటుందని సంఘ పెద్దలు తెలిపారు.

ఘనంగా గోకారయ్య పండగ

వీపనగండ్ల : మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ఘనంగా గోకారయ్య పండుగ వేడుక లను నిర్వహించుకున్నారు గ్రామస్తులు ప్రతి సంవత్సరం పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం జరుగుతుందని వర్షాలు కురవాలని పంట బాగా పండాలని వేడుకొంటూ ప్రజలు మొక్కులు తీరుస్తూ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని మా సర్పంచ్ ఎద్దుల గ్రామ సర్పంచ్ ఎద్దుల అరుణా సురేందర్ రెడ్డి పేర్కొన్నారు

మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

వనపర్తి : తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి హమీద్ యుటిఎఫ్ తరఫున మద్దతు తెలిపి మాట్లాడారు. ఒక్కొక్కరు ఒక్కొక్క విభాగం నుంచి 10, 15, 20 సంవత్సరాల నుంచి ఉద్యోగాల్లో సేవలు చేసిన వారు ఉన్నారన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 22,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక ఆర్థిక సమస్యలతో అతలాకుతలం అవుతున్నారని చెప్పారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించలేక, ఇతర పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులను పడుతున్నారన్నారు. జీతాలు సరిపోక పోషకాహార లోపంతో పాటు పిల్లల చదువులు వైద్య ఖర్చులను భరించలేకపోతున్నారని చెప్పారు.కాబట్టి వారందరికీ వెంటనే ఉద్యోగ భద్రత మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్, కోశాధికారి భాలవర్ధన్, సహాయ కార్యదర్శిలు ఉమామహేశ్వర్ రెడ్డి సౌమ్యరాణి, వెంకటేష్, మీడియా ఇన్చార్జ్ వహీద్, రవి, మహిళా అధ్యక్షురాలు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనూషకు ఘన సన్మానం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర గౌడ్ పారిజాత కూతురు అనూష నీట్ లో ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సీటు ఎంబీబీఎస్ సాధించారు. వీపనగండ్ల గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి తోపాటు గ్రామస్తులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి బస్వరాజ్ గౌడ్, బాల పి రు, వెంకట రాములు గౌడ్ శివకుమార్ బత్తుల యాదయ్య ఎత్తం వెంకటేష్, పలువురు అనూషను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబీబీఎస్ పూర్తిచేసి పేద ప్రజ లకు వైద్య సేవలు అందిస్తూ గ్రామానికి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి: టీఎస్‌యూటీఎఫ్



వనపర్తి : గత 15 సంవత్సరాలుగా సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి .కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ ఎల పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్, కంప్యూటర్ ఆపరేటర్స్, యంఐఎస్ కోఆర్డినేటర్స్ తదితర ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేక వ్యక్తి చాటిని తలపించే విధంగా పనిచేస్తున్నారని, కనీస వేతనానికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా కనీసం హెల్త్ కార్డు గాని, సెలవుల గాని లేవని ఆవేదన వ్యక్తం చేశారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపము నెట్టుకొని ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాశక్తే అంతిమశక్తి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

ప్రజాస్వామ్యంలో ప్రజాశక్తి అంతిమ శక్తిగా ఉంటుందని, ప్రజల శక్తికి ఏ శక్తి సరిపోదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారునగర్ లో నిర్వహించిన జర్నలిస్ట్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్ట్ జీవితం ఉన్నతమైనదని, అందరికీ ఆదర్శంగా పనితీరు ఉండాలని మంత్రి సూచించారు. ప్రముఖ రాజకీయ నేతలు బాల్ థాకరే, ఎల్ కె అద్వానీ, సురవరం సుధాకర్ రెడ్డిలు జర్నలిస్టుగా ప్రముఖ బాధ్యతలు వహించాకే ప్రముఖ పార్టీలో బాధ్యతాయుతంగా పనిచేశారన్నారు. జర్నలిస్ట్ లు రాసిన వార్తలతో ప్రభుత్వాలే కూలిపోయాయని గుర్తు చేశారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజల దృక్పథం మారిపోయిందన్నారు.



తెలంగాణ ఏర్పాటును అప్పట్లో ఒకటి రెండు మినహా మీడియా అంతా వ్యతిరేకించిందని, కానీ తెలంగాణ ఏర్పాటును అడ్డుకోలేక పోయాయన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్లస్థలాలు ఇస్తానని మంత్రి చెప్పారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి ఇంటి స్థలాల పత్రాలు అందజేస్తామన్నారు. స్వంత ఇల్లు ప్రతి ఒక్కరి జీవిత కల అని, జర్నలిస్టుల ఇంటి కలని తాను నెరవేరుస్తానని చెప్పారు. ఇంటి స్థలాలతో పాటు జర్నలిస్ట్ లకు భవిష్యత్ లో గృహలక్ష్మి పథకం కూడా వర్తింపజేస్తామన్నారు. తన పరిధిలో పరిష్కారం అయ్యే జర్నలిస్టుల సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దానికి మించిన సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రజల కోసం పనిచేయడం తన విధిగా భావిస్తానని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమన్నారు. ఈ నెల 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెట్ రన్ కార్యక్రమానికి మీడియా మిత్రులు హాజరుకావాలన్నారు. ఈ సమ్మేళనానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ , నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి రీజినల్ ట్రాన్స్ పోర్ట్ సభ్యులు ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ లో చేరిన యువకులు

వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కొందరు యువకులు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. వనపర్తి జిల్లా వెల్డింగ్ అసోసియేషన్ తరపు నుంచి టిఆర్ఎస్ లో చేరిన 100 మందికి మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఖిల్లా ఘనపూర్ మండల నాయకుల చేరిక

వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు వాల్మీకి సంఘం నాయకులు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు బుచ్చన్న, కార్యదర్శి వెంకటయ్య, రజిత్, కుర్మయ్య కృష్ణయ్య, సూర్య నారాయణ, నగేష్, ఖాజా, రాజు, ఉత్తన్న, సురేష్, ఆంజనేయులు, కృష్ణయ్య, చిన్న ఆంజనేయులు గౌడ్, శరత్, రాములు, బాలిరెడ్డి శంకర్ తదితరులు పార్టీలో చేరగా, వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య బోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూనే, కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌక్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎండి జబ్బార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు ధరలు ఆకాశంలో. మనదేశంలో యువత 65శాతం వరకు ఉన్నారని, వీరులో గణనీయమైన సంఖ్యలో ఉపాధి ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగులు కల్పిస్తామని ప్రధాని మోడీ వాగ్దానం చేసిన ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమయ్యాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందనే వారన్నారు. ఒకవైపు పేదలపై భారాలు వేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీస్తున్నదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో దళిత, గిరిజన, మైనార్టీలు కేటాయించిన ఉపప్రణాళిక నిధులను సబ్సిడీలను 50 శాతం వరకు తగ్గించడం చాలా దారుణమైన వైఖరి ఎండగట్టారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం నిత్యవసరసరుకులు ధరలు తగ్గించాలని, మార్కెట్ వ్యవస్థను పటిష్టపరిచి బ్లాక్ మార్కెటును అరికట్టాలన్నారు. పేదలపై వేసిన పనుల భారాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. కార్పొరేషన్ పై ఆదాయ పనులు 50 శాతానికి పెంచాలన్నారు. ఉపాధి హామీ పనులు కేటాయింపులకు మురుడేట్లు పెంచాలని, విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని వారు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు దళిత బంధు,బీసీ బందు, గృహలక్ష్మి కొందరికి అందుతున్నాయని, అర్హులైన వారందరికీ అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా నాయకులు ఎం రాజు, దేవేందర్, ఎస్ రాజు, ఆర్ ఎన్ రమేష్, నిక్సన్, సాయిలీల, డి కురుమయ్య, వెంకట్ రాములు, రాజశేఖర్, ఆది, బాల గౌడ్, మురళి, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



యువతను మోసం చేస్తున్న పాలకులు : ఏఐవైఎఫ్

నవతెలంగాణ - వనపర్తి



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని యువతకు ఆశ చూపి పాలకులు మోసం చేశారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. వరంగల్లో అక్టోబర్ నెలలో ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహా సభలు జరగనున్న నేపథ్యంలో స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని నరేంద్ర మోడీ, ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్య పూర్తి అనంతరం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేయటంతో ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయని, ఖాళీగా ఉన్న 19 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయటం లేదన్నారు. రాష్ట్రంలో 13 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా సుమారు ఆరు వేలకే నోటిఫికేషన్ ఇవ్వడం మోసగించటమేనన్నారు. మాట తప్పారన్నారు పోటీ పరీక్షలు లీకేజీలు, వాయిదాలతో నిరుద్యోగుల్లో నిరాశ అలుముకుందన్నారు. రూ.3016 లు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, మాట తప్పారని కెసిఆర్ కుబుద్ధి చెప్పాలన్నారు. పీజీలు చేసిన వారు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఉపాధి హామీ కూలికి వెళుతున్నారని పాలకుల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. లీకేజీలపై, ఖాళీల భర్తీకై, గ్రూప్ టు పరీక్షల వాయిదాకై ఏఐవైఎఫ్ పోరాడిందన్నారు. పాలకులు యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, యువతను సమీకరించి పోరాడాలన్నారు. వరంగల్ లో జరిగే రాష్ట్ర రెండో మహాసభలలో యువజన పాలసీపై చర్చ జరుగు తుం దన్నారు. విజయ వంతానికి వనపర్తి జిల్లా నుంచి సన్నద్ధం కావా లన్నారు. నాయకులు చిన్న హను మంతు, సలీం, వంశీ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కూడా కేసీఆర్ ప్రభుత్వామే: ఎమ్మెల్యే

- పజలు బిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమాన్ని కోరుకుంటున్నారు
- ఎమ్మెల్యే ఏ అధ్వర్యంలో మాసన్న,కృష్ణ చేరిక

నవతెలంగాణ -మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో కూడా రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అలాంటిది ఇప్పుడు బిఆర్ఎస్ ను చూసి వణుకుపుట్టినట్టుగా లేనిపోని డిక్లరేషన్ లను ప్రకటిస్తుందన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రంలో అభివృద్ధి చేయదు కానీ, తెలంగాణాలో మాత్రం ఒలకబెడతామని కళల హామీలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు.దేశం మొత్తం కేసీఆర్ పథకాలను అనుసరిస్తుందని అందుకే దేశ ప్రజలు సైతం బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ 15వ తేదీన ప్రారంభం కానుందని గ్రామాల ప్రజలు అందరూ బిందెలతో ప్రాజెక్ట్ నీటిని తెచ్చి దేవాలయాల్లో దేవుళ్ళను కడగాలని సూచించారు.బిఆర్ఎస్ పథకాలను ప్రతి కుటుంబం ఏదో రూపంలో లబ్ది పొందాయని రాబోయే ఎన్నికల్లో కూడా కేసీఆర్ ప్రభుత్వానికి ఆశిసులు కురిపించాలన్నారు. 30ఏండ్ల కళగా ఉన్నా మదనాపురం మండల కేంద్రం అయ్యిందని ఏర్పాటు కోసం ఇచ్చిన హామీని మరవద్దని గుర్తు చేశారు.పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎవరూ అధైర్య పడవద్దన్నారు.అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు అనిమోని మాసన్న, బిజెపి మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ లతో పాటు అజ్జకొలు,తిర్మలాయపల్లె,తదితర గ్రామాలలోని ఆయా పార్టీల వార్డ్ సభ్యులు, నాయకులు,ప్రజలు 300మందికి పైగా ఎమ్మెల్యే ఆల సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపిపి జన్ను పద్మావతి వెంకట్ నారాయణ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బిట్టి యాదగిరి, రైతు బంధు జిల్లా సభ్యులు రవీందర్ రెడ్డి, మండల కో ఆర్డినేటర్ హనుమాన్ రావ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, సర్పంచులు రామ్ నారాయణ, శివశంకర్,కురుమూర్తి,శ్రావణి,శ్రీనివాసులు, ఆంజనేయులు, కురుమూర్తి దేవస్థాన మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,పాలక మండలి సభ్యులు గోపిస్వామి, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్,వాసిరెడ్డి,వాకిట సత్యం, రాజ్ కుమార్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

మోడీ పాలనలో ప్రజలు విసిగిపోయారు

- మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి
- జోడోయాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

వనపర్తి : దేశంలో తొమ్మిది ఏళ్లపాటు కొనసాగిన మోడీ పాలనలో దేశ ప్రజలు విసిగి వేజారిపోయారని మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కార్యక్రమం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంలో వనపర్తి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర చేపట్టారు. ఏఐసీసీ, పిసిసి గెలుపులో భాగంగా వనపర్తి పట్టణ కేంద్రంలో చీర్ల విజయ చందర్ అధ్యక్షతన వనపర్తి పట్టణ కేంద్రంలో మర్రికుంట నుంచి కొత్త బస్టాండ్, రాజీవ్ చౌరస్తా, ఇందిరా చౌక్, బాపనగేరి, గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలనలో ప్రజలు విసిగి వేసాగిన సందర్భంలో రాహుల్ గాంధీ జోడోయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు బిజెపి నేతలు ముద్ద పప్పు రాహుల్ గాంధీ అని, పాదయాత్ర ఎలా చేస్తాడని ఎద్దేవా చేసిన నాయకులు ఈనాడు మొహం ఎక్కడ పెట్టుకోవాలో తెలియట్లేదని ఆయన విమర్శించారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ నాయకుడు చేయని అవినీతి



ఒక్కసారి గెలిచిన నిరంజన్ రెడ్డి చేశారన్నారు. గతంలో కొల్లాపూర్లో నిలబడితే డిపాజిట్ గల్లంతయిందని గుర్తు చేశారు.

పెద్దమందడి మండలం ఎంపీపీ మెగా రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు రాహుల్ గాంధీ గారు 4081 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి దిగ్విజయంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , మైనార్టీ నాయకులు కమర్ మియా జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్దన్ వనపర్తి కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి , కౌన్సిలర్ రాధాకృష్ణ బ్రహ్మం వెంకటేష్ సాయి చరణ్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్,ఉన్నారు.

పెబ్బేరు: ఏఐసీసీ పీసీసీ ఆదేశానుసారం గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో పెబ్బేరు పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభించిన భారత్ జోడో యాత్ర, ప్రారంభమై విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించిన తీరును మలి ప్రజలకు వివరించడం కోసం మండల కేంద్రాలలో ర్యాలీ ని నిర్వహించారు. ఈ విజయోత్సర్యాలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి , వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మండల ప్రధాన కార్యదర్శి మణ్యం జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరేందర్, ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు బీసీ సెల్ వెంకటరత్న నాయుడు ఎస్టీ సెల్ రాజు నాయక్ మైనార్టీ నాయకులు ఎండి షెకిల్ జాంగిర్,షాబదిన్, ఎస్సీ సెల్ గంధం రాజశేఖర్ జిల్లా నాయకులు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , గంధం సునీల్ వినయ్, బుర్ర ముని రాములు, ఎస్సీ సెల్ బాల్ చందర్,కిసాన్ సెల్ హరిబాబు, జగదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, యాదవ్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సాయి తేజ గౌడ్, హేమంత్ రెడ్డి,వినోద్, ఆనంద్ సాగర్, రాంరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా రమేష్,శివ, ఈశ్వర్ రెడ్డి శివ,సహదేవుడు, ఎల్లస్వామి, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం



తాడూర్ : ఎమ్మెల్యే మర్రి జనరల్ రెడ్డి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్యే పదేండ్ల ప్రస్తావనంలో భాగంగా తాడూరు మండలంలో గుట్టలపల్లి గ్రామంలో ప్రారంభమైన యాత్రకు ఆ గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ విజయ అవకాశాలు ఇస్తాయని ఆశాభవ వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు 2014-18 ఏ విధంగా అయితే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారో ఆ తరహాలోనే ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యార రమేష్, నాయకులు తిరుపతిరెడ్డి, మంగి విజయ్, శేఖర్ గౌడ్, సత్తి పాల్గొన్నారు

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ



కల్వకుర్తి : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చేపట్టి గురువారంతో ఏడాదికా వస్తున్నందున పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా బస్టాండ్ తదితర ప్రాంతాలలో నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ నెల 9న పుస్తకావిష్కరణ సభ

నాగర్‌కర్నూల్ డెస్క్ : వజ్రోత్సవ స్వతంత్ర భారతంలో దాదాపు 60శాతం జనాభా ఉన్న బీసీలు తెలుగు రాష్ట్రాలకు ఒక్కరు కూడా ముఖ్యమంత్రి కాకపోవడాన్ని ప్రశ్నిస్తూ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన రెడ్లు, వెలమనేనా! బీసీలు సీఎం కావొద్దా? అనే పుస్తకాన్ని బహుజన మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ హాల్‌లో పుస్తకావిష్కరణ సభ ఈనెల 9వ తేదీ ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సభకు బహుజన వర్గాలందరినీ ఆహ్వానిస్తున్నామని బహుజన మేధావుల ఫోరం సభ్యులు వెన్నచెర్ల సుబ్బయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .

గొర్రెకాపరుల సహకార సంఘం ఎన్నిక

వెల్దండ : మండల పరిధిలోని కుప్పగడ్డ గ్రామ గొర్రె కాపరుల సహకార సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సంఘం అధ్యక్షులుగా మెరుగు శ్రీను యాదవ్, ఉపాధ్యక్షులుగా జల్లేల యాదయ్య యాదవ్, కార్యదర్శి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగాయ్యా యాదవ్, సభ్యులుగా నరకట్ల రమేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్, మురళి, నారయ్య, కొండల్, అశోక్, విష్ణు యాదవ్, జగదీష్, మల్లేష్‌లను ఏకగ్రవంగా ఎన్నుకున్నారు.

ఈనెల 10న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్

నాగర్‌కర్నూల్ డెస్క్ : ఈ నెల 21వ తేదీన హన్మకొండలోని జే.ఎన్ స్టేడియంలో నిర్వహించబోయే ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఈ నెల 10న (ఆదివారం) కల్వకుర్తి సమీపాన గల సీటీఎం కళాశాల మైదానంలో నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. వయో సంబంధిత వివరాలు 14 సంవత్సరాలు పైబడినవారు అర్హులని తెలిపారు.

గ్రామల అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే : జడ్పీటీసీ



పదర : గ్రామాల అభివృద్ధి అంటేనే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అని జడ్పీటీసీ రాంబాబు నాయక్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్.విష్ణుమూర్తి అన్నారు. గురువారం మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో దండోరా కాలనీలో రూ.5లక్షల సీసీ రోడ్డుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరుగుతుందంటే ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతోనే సాధ్యమని గ్రామలలో ప్రజలు ముక్తకంఠంతో అర్చం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం చనిపోయిన బీఆర్ఎస్ నాయకులు చింతల ఈశ్వరయ్య, రాజగిరి చంద్రకాంత్‌లకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని అందరు కొద్దిసేపు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీపీ బిక్య నాయక్, గ్రామ సర్పంచ్ దశరథం నాయక్, సింగల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, గ్రామ వార్డ్ మెంబర్లు, రామ్మూర్తి, సత్యం, తిరుపతయ్య, వెంకటయ్య, వీరయ్య, బ్రహ్మయ్య, సురేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన పెద్ద బోయ్య బిస్సమ్మకి చెందిన మట్టి మిద్దె రెండు, మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నానిపోయి కూలిపోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్‌గౌడ్ బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరిగిందని తెలిపారు. ఆయన వెంట నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ లెటర్

తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన ఎండీ.పర్వీన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతుండగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఉండడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అనసూయ సుధాకర్ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో ఆమెకు మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2లక్షల 50వేలు మంజూరు చేసి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసి లెటర్ అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



కల్వకుర్తి : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి గురువారంతో సంవత్సరం పూర్తి కావడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు జగన్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పేద ముస్లిం యువతులకు ఉచిత వివాహాలు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ డెస్క్

నాగర్‌కర్నూల్ వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని పేద ముస్లిం యువతులకు ఉచితంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పేద ముస్లిం యువతుల తల్లిదండ్రు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది నిర్వహించే విధంగా ఈ ఏడాది కూడా సామూహిక వివాహాలను ఈనెల 28న ఉదయం 10గంటలకు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు 20వ తేదీలోపు తమ దరఖాస్తులను నాగర్‌కర్నూల్ వక్ఫ్ కాంప్లెక్స్ కార్యాలయం లో సమర్పించాలన్నారు. దరఖాసుదారులు ఆధార్ కార్డు జిరాక్స్, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచాలని సూచించా రు. దరఖాస్తు చేసుకునేవారు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి, తాడూరు, తిమ్మాజీపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ మండలాలకు చెందినవారై ఉండాలని సూచించారు. ఇతర వివరాల కోసం నాగర్‌కర్నూల్‌లోని వక్ఫ్ కాంప్లె క్స్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పాలమూరు ప్రజల కల సాకారం కాబోతుంది

- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

కొల్లాపూర్ : ఈ నెల 16న ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు ప్రారంభం కావడంతో పాలమూరు జిల్లా ప్రజల ఎన్నో ఏండ్ల కల సాకారం కాబోతుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల



ప్రాజెక్టును నార్లపూర్ ఇంటెక్ దగ్గర ప్రారంభోత్సవం చేయడంతో పాటు బహిరంగ సభ నిర్వహించడానికి గురువారం స్థల పరిశీలన చేసి అక్కడి నుండి నార్లాపూర్ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ మనోహర్‌లతో కలిసి కొల్లాపూర్, నార్లపూర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పాలమూరు ప్రజల కలలు సెప్టెంబర్ 16న సాకారం కాబోతున్నయ న్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణానది పాలమూరు గుండా ప్రవహిస్తు న్నప్పటికీ తాగడానికి గుక్కెడు నీళ్ళు కరువయ్యేద న్నారు. అప్పటి పాలకులను అడిగితే నది ఏమో కిందికి ఉంటే మీ పాలమూరు గడ్డమీద ఉంది. నీళ్ళు ఎలా వస్తాయని హేళన చేసేవారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్ రావు ఉద్యమ సమయంలో అలంపూర్ వద్ద పాలమూరు గోస చూసి కన్నీరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు ఉద్యమంలో ఉన్న



మేము నేడు ప్రభుత్వం లో ఉన్నాము. మరి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞా నంతో ప్రపంచంలోనే అత్యంత పెద్ద మోటార్లు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు ఏర్పాటు చేసి నీళ్లను ఎత్తి పోసేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. సెప్టెంబర్ 16న నార్లాపూర్ కంట్రోల్ రూం వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటేక్ వద్ద కృష్ణమ్మకు పూలు చల్లనున్నారని తెలిపారు. ఆరోజు ఉమ్మడి పాలమూరు నుండి ప్రతి తాండా, గ్రామం నుండి ప్రజలు కళశాలతో వచ్చి కృష్ణానది నీళ్ల తీసు కొని వెళ్ళి అన్ని దేవాలయాలలోని దేవతల పాదాలు కడిగెందుకు వస్తారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో సస్యశ్యామలం కాబోతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టును ఆపేందుకు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నింటినీ పటాపంచలు చేసి పర్యావరణ అనుమ తులు సాధించడంతో పాటు అన్ని అనుమతులు మంజూరు చేయించారన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, తాండాలు రాబోయే రోజుల్లో పాలమూరు జిల్లా సస్యశ్యామలం కాబోతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే.తారక రామారావు అనేక పరిశ్రమలు తెస్తున్నారని, అందువల్ల పాలమూరు జిల్లా ఒకప్పటి వలసల జిల్లా కాకుండా ఎవరైనా బతకాలంటే వేరే ప్రాంతం వాళ్ళు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నార్లాపూర్ కంట్రోల్ రూం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, మంత్రి వెంట ఉన్నారు.

నరేంద్ర మోడీ విధానాల వల్లే ధరలు పెరిగాయి : సీపీఐ(ఎం)



కల్వకుర్తి టౌన్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పోరేట్ విధానాల వల్ల దేశంలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. పెరిగిన ధరలకు నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పెరిగిన ధరలు తగ్గించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం వల్ల అన్ని రకాల వస్తువులపై భారం పడిందన్నారు. ఇటు బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం పేదల నడ్డి విరిచే విధంగా పనుల భారం మోపిందన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సీపీఐ(ఎం) నాయకులు మల్లయ్య, బాల్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ డెస్క్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను



తీవ్రతరం చేశాయని వాటిపై ప్రజా ఉద్యమాలు నిర్వహించి వెనక్కి కొడతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, మండల కార్యదర్శి కొంపల్లి అశోక్, పొదిల రామయ్య, యాదగిరి, వెంకటయ్య గౌడ్, వెంకటేష్, మహేష్, రాములు, చంద్రయ్య వెంకటస్వామి పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ సిలిండర్ రేట్లు రూ. 200 తగ్గించడం ఇది ఎన్నికల డ్రామా అని ప్రజలు గుర్తించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశా నాయక్, జిల్లా నాయకులు ఎస్.మల్లేష్‌లు అన్నారు. సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను, రాష్ట్ర బీఆర్ఎస్ విధానాలను వ్యతిరేకించాలంటూ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపుమేరకు గురువారం అచ్చంపేట పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకురాలు ఏ.నిర్మల, సీపీఐ(ఎం) నాయకులు కే.సైదులు, నిడిగంటి మహేష్, కూరగాయల మార్కెట్, హమాలి సంఘం నాయకులు రాజు, పర్వతాలు, వంశీ, రవి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నందగోపాల్ పాల్గొన్నారు.

బల్మూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ బడా పెట్టుబడిదారులకు దాసోహం చేస్తూ లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బల్మూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా



వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండీ.లాల్ మహ్మద్, మాసయ్య, బాలయ్య, రజియా బేగం, లక్ష్మమ్మ భాస్కర్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అచ్చే దిన్ ఏమో కానీసచ్చే దినాలు దగ్గర పడ్డాయని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ అన్నారు. గురువారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెరుగుతున్న ధరలను ఉపసంహరించుకోవాలని నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హన్మంతు, రామకృష్ణ, రాము, ఎల్లస్వామి, డి.రాజు, టైలర్ రాము, శివ, ఆములమ్మ, చందు, ఈశ్వర్, దేవరాజ్ పాల్గొన్నారు.

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల జాడ ఎక్కడ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి.సలీం, ముంతాజ్ అలీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారసింగ్, నాయకులు బత్తిని రాజు, రామకృష్ణ, గోవర్ధన్, భాను, లక్ష్మణ్, సంతోష్, వంశీ, శివ పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం : జిల్లా జడ్జీ

- రాజీమార్గంతో కేసుల శాశ్వత పరిష్కారం
- పైకోర్టుల్లో అప్పీలు లేకుండా కేసుల పరిష్కారానికి అవకాశం

నాగర్‌కర్నూల్ డెస్క్ : లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి, చైర్మన్ డి.రాజేష్ బాబు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయానికి గొప్ప, పేద అన్న తేడా లేదన్నారు. ఏ పౌరుడూ ఆర్థిక, మరే ఇతర కారణాల వల్ల న్యాయం పొందే అవకాశాలు కోల్పోరాదన్న ఉద్దేశంతో.. పౌరులకు ఉచిత న్యాయ సహాయం అందించాలని భారత అత్యున్నత న్యాయస్థానం భావించి లోక్ అదాలత్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఆర్థిక లావాదేవీలు, బీమా తదితర కేసులను సత్వరమే పరిష్కరించటానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో కక్షిదారుల ఆమోదంతో రాజీకుదిర్చి ఇరువర్గాలకు న్యాయం జరిగేలా పరిష్కార మార్గాలు చూపుతారన్నారు. లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పైకోర్టుల్లో అప్పీలు చేసుకోవడానికి వీలులేని విధంగా పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు. దీంతో లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా వేలాది కేసులు (దావాలు) పరిష్కారమవుతున్నాయని, వివిధ కేసుల్లో బాధితులు, కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా, ఆర్థికంగా నష్టపోకుండా లోక్ అదాలత్‌లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఏండ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో కేసులు లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కారమవుతాయన్నారు. ఇరువర్గాలకు రాజీకుదిర్చి, ఇద్దరికీ సమ్మతమైన న్యాయాన్ని అందిస్తున్నారన్నారు. లోక్ అదాలత్‌లో మోటారు వెహికిల్ యాక్టుల్లోనూ, ఆబ్కారీ (ఎక్సైజ్) కేసులు, బ్యాంకు రుణాలు, కుటుంబ తగదాల కేసులు, ఇలా పలు కేసులు పరిష్కరిస్తారన్నారు. సెప్టెంబర్ 9న జాతీయ లోక్



అదాలత్‌లో రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉందని, లోక్ అదాలత్ గురించి ఆయన పలు విషయాలు తెలిపారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా రాహుల్ గాంధీ స్ఫూర్తితో పని చేయాలి

- కాంగ్రెస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : దేశ ఐక్యతను చాటేందుకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను దేశంలో, రాష్ట్రాలలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ 148రోజులు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారని, అదే స్ఫూర్తితో రాష్ట్రంలో నియోజకవర్గాలలో కాంగ్రెస్‌ను గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి కోరారు. గురువారం రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి ర్యాలీ నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత



డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో బాణాసంచా పేల్చి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మునిసిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా నిర్వహించిన ఐక్యత యాత్ర ఎన్నో ప్రయోజనాలను చేకూర్చిందని, కర్ణాటక రాష్ట్రంలో విజయం సాధించామన్నారు. రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందుకు కాంగ్రెస్ శ్రేణులు అంతా నిరంతరం పని చేయాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మయ్య, కోటయ్య, సంతోష్ రావు, మిద్దె రాములు, టీపీసీసీ సభ్యులు బాలా గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, తిరుపతయ్య, కరుణాకర్ రెడ్డి, మిద్దె మల్లేష్, శ్రీకాంత్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణా జన్మాష్టమిని వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సతీమణి మర్రి జమునరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి జమున రాణిని సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల





లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణతో కోలాటాలు వేశారు. అనంతరం మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో యాదవ సోదరులు మండల పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ మాకం వెంకటే శ్వర్లు, ఆలయ నిర్వాహకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదర : మండల కేంద్రంతో పాటు వంకేశ్వరం, చిట్లంకుంట, మారెడుగు గ్రామాలలో యాదవులు అందరూ కలిసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు బైకుర్యాలీ నిర్వహించి కృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులను డీజే సౌండ్‌తో ఊరేగింపు నిర్వహించి, ఉట్లను కొట్టి నృత్యాలు చేశారు. యాదవులు ఇండ్లలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలతో పండుగ వాతావరణం నెలకొల్పారు. అనంతరం రాత్రి నృత్యాలు, కోలాటాలతో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని ఊరేగించారు. కార్యక్రమంలో అజయ్, శంకర్, పెద్దిరాజు, ముత్యాలు, వెంకటయ్య, రామలింగయ్య, రమేష్, జిటి.యాదవ్, రేణు, శివ, శరత్, కాటంరాజు, రాము పాల్గొన్నారు.

ఆలరించిన చిన్నారుల వేషధారణ



అచ్చంపేట రూరల్ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అచ్చంపేట పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ కందూరు సుధాకర్ మనుమడు, మనవరాలు శ్రీకృష్ణుని వేషధారణ చేసి అలరించి పలువురి ప్రశంసలు పొందారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ గద్వాల
శుక్రవారం 08 సెప్టెంబర్ 2023

దేశాభివృద్ధి కోసమే జోడోయాత్ర : వంశీ చందర్‌రెడ్డి

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర దేశ అభివృద్ధి కోసమేనని ఆ పార్టీ సీడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో జోడొయాత్ర చేపట్టి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా గడియారం చౌరస్తాలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం కులం,మతాలను ప్రాంతాలను వేరు చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఐక్యం చేస్తూ దేశ అభివృద్ధి కోసమే భారత్ జోడోయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 145 రోజులు 4981 కిలోమీటర్లు ఈ యాత్ర సాగిందన్నారు. చలి ఎండ వాన లెక్కచేయకుండా రాహుల్ గాంధీ చేసిన యాత్ర కాంగ్రెస్ పార్టీకి పునర్జీవం పోసిందని తెలిపారు. యాత్ర సాగిన కర్ణాటక ఎన్నికలు దీనికి నిదర్శనం అన్నారు. వచ్చే తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని జోష్యం చెప్పారు. దేశ సంపదను దోచి తన అనుచరులైన కార్పొరేట్లకు పంచి పెడుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసే దేశంలో.. ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సభలో జిల్లా అధ్యక్షులు జీ. మధుసూదన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, ప్రదీప్ గౌడ్, కొత్వాల్, ఎన్ పీ వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్ , జహీర్ ,సాయి బాబా, వసంత, అనిత తదితరులు పాల్గొన్నారు.

సీడ్‌పత్తి రైతులను ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాండురంగారెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నడిగడ్డ ప్రాంతలో ఎర్ర తెగులు సోకి నష్టపోయిన సీడ్‌పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ గద్వాల జిల్లాలో గత 20 సంవత్సరాల నుంచి రైతులు సీడు పత్తి పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఎర్ర తెగులుతో పంట నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని వాపోయారు. జిల్లాలో పదివేల ఎకరాలలో నష్టం జరిగి ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ.40 నుంచి 50 వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయినట్లు పేర్కొన్నారు. జరిగిన నష్టానికి కంపెనీలు ప్రభుత్వం బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జూన్, జూలై నెలలో కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులతో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ కంపెనీలు , వ్యవసాయ అధికారులతో మాట్లాడి జరిగిన నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వర్షాలు సక్రమంగా కురువక పోవడం వల్ల అతివృష్టి వల్ల పంటలు మొత్తం పెద్ద మొత్తంలో నష్టం జరిగి రైతంగం అప్పుల ఊబీలో కోరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు పరిహారం చెల్లించే విధంగా కంపెనీలతో మాట్లాడాలని, ఇదే విషయమై రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ రఘునందన్ రావుతో వినతిపత్రం అందించనట్లు తెలిపారు. ఇందుకు వారు స్పందించి.. గద్వాల ప్రాంత సీడ్‌పత్తి రైతులకు ఎకరానికి నష్టపరిహారం కింద రూ.40 నుంచి 50 వేలు చెల్లించి ప్యాకెట్ ధర రూ.700 ఇవ్వాలని, పంటలకు బీమా సౌకర్యం కల్పించి ఎకరాకు లక్ష రూపాయలు వడ్డీ లేని రుణం రైతులకు ఇవ్వాలని, ఫౌండేషన్ సీడు రైతులకు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. అలాగే డిసెంబర్‌లో పత్తి విత్తనాలు జిన్నింగ్ అయిన తర్వాత మార్చి,

ఏప్రిల్ నెలలో రైతులకు డబ్బులు చెల్లించాలని, కంపెనీలు రైతుల మధ్య వ్రాతపూర్వక ఒప్పందం (అగ్రిమెంటు) చేయించుకుని రైతులకు ఒక కాఫీ ఇవ్వాలని లేనియెడల గద్వాల సీడ్ రైతులతో హైదరాబాదుకు పాదయాత్రగావస్తామని మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు వీవీ నరసింహ , సీతారాములు , మోష , తిమ్మప్ప , సులేమాన్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం విఫలం

- సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు వీవీ నరసింహ



గట్టు : ధరలను నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు వీవీ నరసింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం , పప్పు, కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ , పాల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదని అన్నారు. ధరలు పెంచి ప్రజల మీద భారం మోపి దేశంలోని కొంతమంది పెట్టుబడుదారులు, సంపన్నులకు దోచిపెడుతుందన్నారు. నిరుద్యోగ సమస్య తారస్థాయికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య , వైద్యం పేద ప్రజలకు అందకుండా పోతుందన్నారు. రైతులను లక్ష అధికారులు చేస్తామని ఉన్న భూములను కార్పొరేటు కంపెనీలకు కట్టబెడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాలలో ఉపాధి కల్పన సన్నగిల్లుతుందని, మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాపోయారు. దేశ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతూ దళిత క్రిస్టియన్స్ , మైనార్టీలు సామాజిక వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మదా , తిములమ్మ , బలరాముడు , గోవిందు , స్వామి, వెంకటేశు , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

- డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సక్రి నాయక్



ఉండవల్లి : ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, మందులు విక్రయించాలని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సక్రినాయక్ అన్నారు. గురువారం మండలంలోని కంసుపాడు, ఉండవల్లి ,తక్కశిల గ్రామాల్లోని ఫర్టిలైజర్స్, క్రిమిసంహారక మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, క్రిమిసంహారక మందుల రికా ర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న డీలర్లు ఈ నామ్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. రైతులు, కాంప్లెక్స్ ఎరువులు, పొటాషియం, డీఏపీ తగు మోతాదులో వాడాలని రైతులకు సూచించారు. క్షేత్రస్థాయిలో కంది, పత్తి , మొక్కజొన్న ,ఆముదాలు , మిరప వంటి పంటలను పరిశీలించారు. సస్యరక్షణ చర్యలను రైతులకు సూచి ంచారు. రైతుల ఎరువులు, మందులు కొనుగోలు చేసేటప్పుడు విధిగా రసీదు పొందాలని సూచించారు. ఆధార్ నంబరు నమోదు చేసి ఆన్లైన్ ద్వారా రైతులకు విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు , డీలర్లు పాల్గొన్నారు.

వైద్యారోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ధరూర్ : వైద్యం ఆరోగ్య రంగాలపై.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం రూ. 5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వార్డులోఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో మిగతా మండలాల్లో కూడా ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య బీమా ప్రతి వ్యక్తికి తప్పనిసరి అవసరమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ వల్ల కార్పొరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలో పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులుఇవ్వడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులని ఇన్సూరెన్స్ చేయించుకొని కార్డు పొందాలని కోరారు. కావాల్సిన ధ్రువపత్రాలు తెల్ల రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్ , ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే వాలంటీర్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

బీఆర్ఎస్ జెండావిష్కరణ

ఇటిక్యాల: మండల కేంద్రంలోని ఎర్రవల్లిలో బీఆర్‌టీయూ డ్రైవర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ అతి థులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాం రెడ్డి, మాజీ ఎంపీ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథ్, అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి మంద శ్రీనాథ్ ,ఇటిక్యాల మండల ముఖ్య నేతలతో కలిసి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల జెడ్పీటీసీ సభ్యులు హనుమంత్ రెడ్డి , ఇటిక్యాల మండల ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి , షేకపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి , బీఆర్‌టీయూ యూనియన్ ప్రెసిడెంట్ ఉపేంద్ర బాబు , ఉపాధ్యక్షుడు సర్వేశ్ గౌడ్, తిమ్మాపురం నారాయణ నాయుడు, కొండేరు ఎంపీటీసీ బొట్టుబిళ్ల వీరన్న , మంద యోహాను , రఘు , రాములు , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై నిరసన



అలంపూర్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం అలంపూర్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీ(ఐ)ఎం మండల కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలు 200 శాతం పెరిగిందని, నిరుద్యోగం, ఉపాధిహామీ పథకం కుదింపునకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యం లో నిరసనలు,ధర్నాలు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టి పేరుతో నిత్యావసర వస్తువుల మీద,విద్యవైద్యం పై 8 నుంచి 18 శాతం వరకు పన్ను విధించి ప్రజల ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టిందని,ప్రభుత్వ సంపదను కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు ఖారు చౌకగా అప్పజెప్పి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని అన్నారు.రోజు రోజుకు నిరుద్యోగం పెరిగిపోతోందని, ప్రజల కొనుగోలు శక్తి దెబ్బతినే విదంగా ఉపాధి హామీ పథకం పూర్తిగా లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో సగానికి సగం కుదించిందని అన్నారు.కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల కు అప్పచెప్పడం వలన కార్మికులకు అడిగే హక్కులు లేకుండా చేస్తోందని అన్నారు.ఆర్థిక వ్యవస్థ గాడి లో పడాలంటే కార్పొరేట్లపై, ప్రైవేట్ సంస్థలపై 50 శాతం పన్ను వేయాలని పేద,సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని,ప్రభుత్వ ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేయాలని,ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాజు, ఎలియ, సిఐటియూ నాయకులు చాంద్ బాషా, శ్రీనివాసులు, నజీర్, నరసింహ, ఓబులేసు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లాడ్జ్ ప్రారంభం

ఇటిక్యాల : మండల కేంద్రంలోని కొట్టం కాలేజీ ఎదురుగా నిర్మించిన తిమ్మాపురం నారాయణ నూతన ంగా వెంకటేశ్వర లాడ్జ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి హాజరై లాడ్జ్ రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై దూరప్రాంతాల నుంచి ప్రయాణం చేసే ప్రయాణికులు అక్కడక్కడ ఆగి రెస్ట్ తీసుకునే విధంగా ఇలాంటి లాడ్జ్‌లను ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా లాడ్జ్ నిర్మాణం చేపట్టిన తిమ్మాపురం నారాయణ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం



అయిజ : అయిజ మున్సిపాలిటీ పరిధిలో సుంకులమ్మ అవ్వ , లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణం కోసం ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం కోరగా ..ఆలయ కమిటీ కి రూ.50 వేలను మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి గురువారం ఆయన స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ శ్రీ సుంకులమ్మ అవ్వ దేవస్థానం కమిటీ, గుడి పూజారులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



అలంపూర్ : 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 104 ఉద్యోగులు గురువారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104.ఎఫ్డిహెచ్ఎస్ ఉద్యోగులకు, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లించుటని రద్దుచేసి ప్రభుత్వం ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగులు కోరుకున్న ప్రాంతానికి బదిలీలు చేయాలని, హెల్త్ కార్డులు అందించి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, 35 క్యాజువల్ లీవులు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు నాగన్న, నారాయణ, శేఖర్, చాంద్బాషా, బీచుపల్లి, శ్రీహరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో.. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా కేటీ దొడ్డి మండలం పాతపాలెం గ్రామంలోని వెంకట్ రెడ్డి మనువరాలు యోధరెడ్డి జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి యోధరెడ్డి జన్మదిన సందర్భంగా హెల్త్ క్యాంప్ కార్యాలయంలో పాల్గొని ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఏదైనా సరే మీకు నచ్చిన విధంగా సమాజానికి ఉపయోగపడేలా ఎవరికైనా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు, చక్రధర్ రావు, వెంకటన్న గౌడ్, నవీన్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, గోపి, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్దకల్: మండలంలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన తిమ్మప్ప మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత నాగర్‌దొడ్డి గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె వెంబడి అమరావాయి కృష్ణారెడ్డి, జంగం శేఖరయ్య, నరసిహులు, ఇమ్మానుయేల్ తదితరులు ఉన్నారు.



ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఇటిక్యాల: మండల కేంద్రం లోని ధర్మవరం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎంపీ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇన్‌చార్జీ మంద శ్రీనాథ్, ఇటిక్యాల మండల ముఖ్య నేతలతో కలిసి పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి , జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి , ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి , షేకపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి , వెంకటేశ్వర రెడ్డి , రుక్కుమాంద రెడ్డి , గోపాల్ రెడ్డి , నాగరాజు , సాయి బాబా , భరత్, ధర్మవరం గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

అయిజ : ఎక్లాస్ పురం గ్రామం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా ఎస్ ఏ సంపత్ కుమార్‌తో పాటు అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, అయిజ మండల అధ్యక్షులు జయన్న, పట్టణ అధ్యక్షులు మధు కౌన్సిలర్ గిత్తల దేవరాజు శంకర్ గౌడ్ గాలి రెడ్డి బసవరాజు, సులోచన, దొడ్డప్ప, మైనర్ బాబు దేవేందర్ , చిన్నారి,విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



దూల్యానాయక్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



పెద్దకొత్తపల్లి : మండలంలోని జొన్నలబోగుడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్ తండ్రి , మాజీ ఎంపీటీసీ , సర్పంచ్ దూల్యా నాయక్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం జొన్నలబోగుడ గ్రామంలోని వారి ఇంటికి చేరుకొని దూల్యా నాయక్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటి పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న దూల్యానాయక్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూలియా నాయక్ సర్పంచ్ గా , ఎంపీటీసీగా ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన చనిపోవడం చాలా బాధాకరమని, ఆయన సేవలు పార్టీకి గ్రామ ప్రజలకు ఎంతో అవసరం ఉండేదని అన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తిని చనిపోవడం బాధాకరమనిఅన్నారు. ఆయన వెంబడి నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు , బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు నగదు అందజేత



నర్వ : మండల కేంద్రానికి చెందిన బీ ఆర్ ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప ప్రభుత్వ పాఠశాలకు రూ.15 వేల16 రూపాయాలు నగదు అందజేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బ్లాక్ బోర్డులు తదితర వసతుల కల్పన కోసమని గ్రామస్తులు అయ్యప్పను కోరగా ఆయన తక్షణమే స్పందించి రూ .15 వేల 16 ను ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి సర్పంచ్ సుజాత కు అందజేశారు. ఈ సందర్భంగా దండు అయ్యప్పను గ్రామస్తులు పూలమాల ,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు రాజ రెడ్డి, గ్రామస్తులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'ని మంజూరు చేయండి



ఊట్కూర్ : 'గృహలక్ష్మి' బీసీ బంధు పథకాలకు ఎంపిక చేయాలని మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు కోరారు. గురువారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి కలిసి కోరారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ ంలో బీసీ బంధు పథకం కింద 65 మంది, గృహలక్ష్మి పథకం కింద 40 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమ గ్రామ ంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గోవింద గౌడ్ , కొత్తపల్లి శంకరప్ప, కుమ్మరి లక్ష్మప్ప , పూలమాల శంకరప్ప ట్రైలర్ శంకర్ , బస్వరాజ్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

పేదలకు వరం 'ప్రభుత్వ పథకాలు'

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

ఊట్కూర్ : పేదలకు వరంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారంగా మారకుండా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. నిరుపేదల సంక్షేమానికి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రం లోని అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ న్యాయం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి ఊట్కూర్ ఉప సర్పంచ్ హిబాద్ తు ల్ రహిమాన్, మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్ బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి శేఖర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ సతీష్ కుమార్ , జమీర్ అలీ తోపాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ నాయకులు అభిమానులు లబ్దిదారులు పాల్గొన్నారు





గ్రామాల అభివృద్ధికి కృషి ..

బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూ గ్రామాల రూపు రేఖలు మారుస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒక విజన్‌తో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలలో నర్సరీలు, క్రీడామైదానాలు, స్మశాన వాటికలు తదితర అనేక పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం పీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి , స్థానిక సర్పంచ్ సరోజ సమృద్ధి , ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , ఊట్కూర్ ఉపసర్పంచ్ హిబాద్ తుల్ రహిమాన్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి , లక్ష్మారెడ్డి , జమీర్ అలీ, శివరామరాజులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు , నాయకులు , గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో నిరసన



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముస్తాపేటలో సీపీ(ఐ)ఎం గ్రామకమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్, సర్పంచ్ లాలప్ప హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉపాధి కూలీలకు రోజుకు రూ.600ల కూలి చెల్లించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పన్నుల రూపంలో పేదలపై భారాలను మోపుతూ పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చి పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 సంవత్సరాల కాలంలో వంటగ్యాస్ పై 8 వందల రూపాయలు పెంచి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం రూ.200లు తగ్గించి మహిళలపై ప్రేమ ఒలకబోస్తోందని విమర్శించారు. జీఎస్టీ పేరుతో ప్రజలు వాడే ప్రతి వస్తువు పై పన్నులు పెంచి భారం మోపుతుందని అన్నారు. పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తుందని అన్నారు. ఉపాధి హామీ పనికి నిధులు తగ్గించి పేద ప్రజలకు ఉపాధి హామీ పనిని దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. ఉపాధి పనికి మూడు రెట్లు నిధులు పెంచి యంత్రాల వాడకాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్‌లతో పాటు నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు హామీలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం ముస్తాపేట గ్రామ కమిటీ నాయకులు లాలప్ప, రాజు, మాలెల గోవిందు, దుప్పటి ఘట్టు గోవిందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశా..

- టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు



పెద్దకొత్తపల్లి : గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశానని, పార్టీ తన కృషిని గుర్తించి అధిష్టానం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం తన గెస్ట్ హౌస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా చింతలపల్లి జగదీశ్వరరావు హాజరై మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతు, కార్యకర్తల అండతో కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, అందుకు నియోజకవర్గ ప్రజల అండదండలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బీఆర్ఎస్ లో చేరారని, అప్పుడు కూడా బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉన్నానని ఆయన వెళ్లిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వచ్చింది, కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించి, పార్టీ అధిష్టానం కొల్లాపూర్ కాంగ్రెస్ టిక్కెట్ తనకే కేటాయిస్తుందన్నారు. బరిలో నిలిచేది నేనేనని, నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొల్లాపూర్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి సత్తాను చాటుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్ ,కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు గాదెల సుధారాణి రత్నాప్రభాకర్ రెడ్డి , జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ..



రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జోడో యాత్రలో భాగంగా దేవుని తిర్మలాపూర్ గ్రామంలో వెంకటేశ్వర్లుస్వామి వారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకొని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించి నేటికీ సంవత్సరం కావడంతో అందుకు సంఘీభావంగా టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించి పెద్దకొత్తపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆయన వెంబడి కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కొల్లాపూర్ బ్లాక్ అధ్యక్షులు రాముయాదవ్ ,కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గాదెల సుధారాణి రత్నాప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ,కోఆప్షన్ నెంబర్లు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు , అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



కోడేరు : మండలం లోని తీగలపల్లి గ్రామానికి చెందిన శంకర్ తండ్రి పెద్ద బాలయ్య అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి వివరించగా ఆయన స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ.1,00,000/-ల ఎల్ఓసీని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, బోరెల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నర్వ : రాష్ట్రంలో గొల్ల, కురుమల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణా ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా నర్వ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి మంజూరైన 30 యూనిట్ల గొర్రెలను జెడ్పీటీసీ గవిని జ్యోతి, ఎంపీపీ జయరాములులతో కలిసి గ్రామ సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గొల్ల, కురుమలను పట్టించు కోలే దన్నారు. గొల్ల, కురుమలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు.గొర్రెల పంపిణీతో లబ్దిదారుల జీవితాల్లో వెలుగులు నింపు తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గొర్రెలు పంపిణీ చేసి వారికి ఉపాధికల్పిస్తున్నామన్నారు. అనంతరం లబ్దిదారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించి గొర్రె పిల్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి, ఉప సర్పంచ్ రాజా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, నాయకులు కిరణ్ ప్రకాష్ రెడ్డి, దండు అయ్యప్ప, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గొల్ల కురుమ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపోలో గురువారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొర సుందర్ హాజరై మాట్లాడారు. ఆర్టీసీడిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజ మాన్యంతో, ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్క రానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంఘం ఎస్సీ, ఎస్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్. నరసప్ప, కార్యనిర్వాక అధ్యక్షులుగా సరోజ, కార్యదర్శిగా టీ. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా సంతోష్ కుమార్, కోశాధికారిగా రఘురాం, ప్రచార కార్యదర్శిగా శివరాములు, ముఖ్య సలహాదారులు గా సత్యనారాయణలను ఎన్నుకున్నారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నికృష్ణ నాయక్, రఘురాం, లక్ష్మణ్, కృష్ణ, సంతోష్, భాగ్యమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి



మరికల్ లో..

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని గురువారం వివిధ పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుని వేషాధారణలో చూపరులను ఆకట్టుకున్నారు.అలాగే నారాయణపేట మండలంలోని నాటి లోకాయపల్లి సంస్థానంలో వెలసిన గోపాల స్వామి ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి అనంతరం డోలారోహణం,భజన కార్యక్రమాలను నిర్వహి ంచారు. గురువారం ఉదయం గోపూజ గోపాల స్వామి వారికి అభిషేకం కార్యక్రమాలను నిర్వహి ంచా రు. అనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరిగే కృష్ణాష్టమి వేడుకల మాదిరిగా ఈ ఏడాది కూడా వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంకాలం స్వామి వారి డోలారోహణ చిత్రప టాలతో నారా యణపేట పురవీధుల గుండా ఊరే గింపుగా బయ లుదేరి పట్టణంలోని బహర్ పేట వీధిలో స్వామివారి ఊరేగింపుతో ముగిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పట్టణ ప్రజలు, వివిధ గ్రామ ప్రజలు భక్తులు, వివిధ రాజ కీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే మండలంలోని పెద్ద జట్రం , ముగ్దుంపూర్, ఎడవెల్లి , నిడుగుర్తి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

మరికల్ : మండలకేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా చిన్నారి విద్యా ర్థులు, చిన్న కృష్ణుల వేషధారణలతో తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల తోటి విద్యార్థులను, ఎంతగానో కృష్ణ, గోపికల పాత్రలో అలంకరించారు. ఈ సందర్భంగా ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. శ్రీ విద్య మందిర్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులందరూ సరదాగా ఉట్టి కొట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు ప్రోత్సాహన్ని కల్పించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, యువక మండల కార్యవర్గ సభ్యులు, బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు, మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



నారాయణపేట టౌన్‌లో..

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఎస్సై సీ.హెచ్. కురుమయ్య



నర్వ : శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సీ.హెచ్. కురుమయ్య తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ,కుటుంబ తగాదాల కేసులు, విద్యుత్ చోరీ , కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ – చలాన్ కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, తదితర రాజీపడదగు కేసులను ఇరు వర్గాల అంగీకారంతో పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేకోవాలని కోరారు.

చిరుధాన్యాలపై అవగాహన



ఊట్కూర్ : పోషణ మాసం సందర్భంగా గురువారం మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లో చిరుధాన్యాలపై అంగన్‌వాడీ చిన్నారులు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలను అలంకరించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యత, ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో గురువారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలో రూ.7 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులను మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అనునిత్యం సహకరిస్తున్నటువంటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ అదిశేషు, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్ ,చిన్న ఎల్లారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ముత్తు, ఏఈ రమేష్ నాయుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర యాదవ కులస్తులు శ్రీకృష్ణునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉట్టి కొట్టిన గుణమోని నాగేంద్ర కుమారుడు రాకేష్ ఉట్టి కొట్టారు. ఉట్టి కొట్టిన రాకేష్ కు స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య . వార్డ్ మెంబర్ గడ్డి కోపుల ఎల్లయ్య గ్రామంలోని యువకులు, మహిళలు యాదవ కులస్తులు ,చిన్నలు, పెద్దలు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.